క్లుప్తంగా

ఆలీనగర్‌ను దుగ్గిరాలలో విలీనం చేయాలి



దుగ్గిరాల: ఎన్నో ఏళ్లుగా చిన్న పాటి సమస్యకు కూడా కొలకలూరు గ్రామం వెళ్లాల్సి వస్తోందని ఆలీనగర్ కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం దుగ్గిరాల మసీదు పక్కన గల ఆలీనగర్‌లో నివాసం ఉంటున్న ప్రజలు.. వారు ఎదుర్కొంటున్న గ్రామ విలీనంపై మాట్లాడారు. ప్రతి చిన్న పనికి కూడా 7 కిలో మీటర్ల దూరంలో ఉన్న కొలకలూరు గ్రామం వెళ్లడం ఇబ్బందిగా ఉందని వారు వాపోయారు. ఇప్పటికైనా ఆలీనగర్‌ను దుగ్గిరాలలో విలీనం చేసి ఇబ్బందులు తొలగించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎండీ సుభాని, ఎండీ హాజిక్, ఫతాన్, జున్ను ఖాన్, ఎండీ ఉస్మాన్, క్రోసి, షేక్ భాషా తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ



దుగ్గిరాల: జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి రక్షిత ట్యాంకును రూ.4.7 కోట్ల నిధులతో నిర్మిస్తున్నారు. దుగ్గిరాలలో నిర్మిస్తున్న ఈ వాటర్ ట్యాంకు నిర్మాణానికి శుక్రవారం మండల ఎంపీపీ షేక్ జబీన్ పాల్గొని శంకుస్థాపన చేశారు. గ్రామానికి కృష్ణానది ద్వారా వచ్చే నీటిని వినియోగించి ప్రతి ఇంటికీ మంచినీటిని అందిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో బాణావత్ ఖుషీబాయి, శ్రీఅనిత, ఉన్నం ఝాన్సీ, గూడూరు వెంకట్రావు, ఈవో కె.వివేకానంద, డీఈ రామకృష్ణరావు, ఏఈ వేణుగోపాల స్వామి, డిప్యూటి ఎంపీడీవో కె.జె.నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

కోనేరు చుట్టూ కంచె పనులకు శంకుస్థాపన



ఫిరంగిపురం: మండల కేంద్రంలోని కోనేరు చెరువు కట్టకు రక్షణగా కంచె పనులు శుక్రవారం చేపట్టారు. ఈ పనులను గ్రామానికి చెందిన రామిశెట్టి శిల్ప(సాఫ్టవేర్ ఇంజినీర్), జర్మనీకి చెందిన ఇటిజన్, రోటరీ క్లబ్ రిటునిజన్‌టూబినిజన్ సహకారంతో చేపట్టారు. రూ.12 లక్షల వ్యయంతో చేపడుతున్న పనులకు బాల ఏసుదేవాలయ విచారణ గురువులు ఫాతిమా మర్రెడ్డి, స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రామిశెట్టి జోజప్ప, ఎం.చిన్న నరసింహారావు, సర్పంచ్ మేడాబాబు, పి.థామస్, వై.ప్రకాష్, బాలజోజి, కె.కొండలు పాల్గొన్నారు.

ఆలయ పాలకవర్గం ప్రమాణ స్వీకారం



బేతపూడి(మంగళగిరి): మండలంలోని బేతపూడి గ్రామంలో కొలువైన శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఆలయం(శివాలయం) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం నిర్వహించారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా వాసా శ్రీనివాసరావు, ఎక్స్ అఫిషియో సభ్యుడు కలుపుకొని 10 మంది పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పాలకవర్గానికి రాష్ట్ర పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మిలతో పలువురు టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

రైతుల సంక్షేమం కోసం కృషి



ఫిరంగిపురం: రైతుల సంక్షేమం కోసం తనవంతుగా కృషి చేస్తానని కేంద్ర సహకార పరపతి సొసైటీ చైర్మన్ కె.రామకోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని సొసైటీలో శుక్రవారం నూతన చైర్మన్‌గా రామకోటేశ్వరరావు, డైరెక్టర్లుగా విశ్వనాథరెడ్డి, కె.ఏడుకొండలు బాధ్యతలు స్వీకరించారు. వారికి పలువురు నాయకులు, రైతులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.నరసింహారావు, హృదయరాజు, జి.చంద్రశేఖర్, మహ్మద్ యాకోబ్, ఆళ్ల కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.

ప్రధాన రహదారుల విస్తరణ ఎప్పుడో!



విస్తరణ లేకపోవడంతో తెనాలి రోడ్డులో ట్రాఫిక్

- విస్తరణకు నోచుకోని తెనాలి రోడ్డు
- ట్రాఫిక్ నియంత్రణ కరువు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

మంగళగిరి: ఎంటీఎంసీ అభివృద్ధే లక్ష్యంగా గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నగర ప్రధాన రహదారి అయిన గౌతమబుద్ధ రోడ్డును విస్తరించింది. తెనాలి రోడ్డుతో పాటు మరి కొన్ని రోడ్ల విస్తరణకు శ్రీకారం చుట్టింది. కాగా 2024 ఎన్నికలు రావడంతో రోడ్ల విస్తరణ పనులు నిలిచిపోయాయి. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి రాష్ట్ర మంత్రిగా ఉన్న నారా లోకేష్ రోడ్ల విస్తరణపై దృష్టి సారించకపోవడంతో నగర వాసులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడంలేదు. తెనాలి రోడ్డు విస్తరిస్తామని చెబుతున్నా ఆచరణకు నోచుకోవడం లేదు. దీంతో



గౌతమబుద్ధ రోడ్డుపై నిలుపుతున్న ఆటోలు

కూటమి ప్రభుత్వంపై వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

క్రమేణా పెరుగుతున్న ట్రాఫిక్..

నగరంలో ఉదయం.. సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల విద్యార్థుల బస్సులు వెళ్లి వచ్చే సమయంలో నగరంలోని పాత బస్టాండ్, సెంటర్, గౌతమబుద్ధ రోడ్డుతో పాటు పలు రోడ్లలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రతి రోజు తెనాలి రోడ్డులో ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో చేనేత వస్త్ర దుకాణాలకు వచ్చే వారి కార్లు తెనాలి రోడ్డులోనే పార్కింగ్ చేస్తున్నారు. ఫలితంగా మరింత ట్రాఫిక్ నిలిచిపోయి తెనాలి రోడ్డులో వెళ్లాలంటేనే స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పలు సందర్భాల్లో ఆటోలు కూడా రహదారికి మధ్యలో నిలిపివేస్తున్నారు.

ట్రాఫిక్‌పై చర్యలు తీసుకుంటాం..



నగరం విస్తరిస్తున్న నేపథ్యంతో పాటు వీఐపీల రాకపోకలు పెరగడం, వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రైవేటు యూనివర్సిటీలు, పాఠశాలల బస్సులు తిరిగే సమయంలో నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. కొన్ని ప్రధాన కూడళ్లలో సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నాము. తెనాలి రోడ్డులో వాహనాలు, కార్లు ఆపితే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.


– మురళీ కృష్ణ, నార్త్ జోన్ డీఎస్పీ

అట్టహాసంగా గురుపూజోత్సవం

ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం



గురువులను సత్కరిస్తున్న విద్యా సంస్థల సెక్రటరీ



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



యోగా టీచర్లను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న వారిని సత్కరిస్తున్న తోటి ఉపాధ్యాయులు



సీనియర్ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

మోతడక(తాడికొండ): తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వమించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా సంస్థల సెక్రటరీ వై.సుజిత్ కుమార్ పాల్గొని పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. గురువులు విద్యతో పాటు విలువలు, విచక్షణ నేర్పిస్తారని.. అదే మనల్ని మంచి వైపు నడిపిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు, డీన్‌లు డాక్టర్ వీవీ సుబ్బారావు, పి.బాలమురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యర్రబాలెం(మంగళగిరి): యర్రబాలెం రెయిన్ బో స్కూలులో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి రాధాకృష్ణ జయంతి నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయనులకు ఘనంగా సత్కరించి గురుపూజోత్సవం విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.

పెదవడ్లపూడి(మంగళగిరి): పెదవడ్లపూడి బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంటర్‌లోని మండల పరిషత్ యూపీ స్కూలులో అన్నే పద్మలత, వెలగపూడి శ్యామల ఆధ్వర్యంలో యోగా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా యోగా సాధకులు యోగా టీచర్‌లు కీర్తి, లింగినేని శ్యామలను ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహూకరించారు.

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై అవార్డు అందుకున్న ఉపాధ్యాయులను శుక్రవారం చిర్రావూరు జిల్లా పరిషత్ పాఠశాలలో తోటి ఉపాధ్యాయులు సత్కరించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చిర్రావూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ, నులకపేటలోని యూపీ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు అహమదున్నీసా, ఉండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, వడ్డేశ్వరం ఎంపీపీఎస్ స్కూల్ ఉపాధ్యాయులు పి.సాంబశివరాలు అవార్డులు అందుకున్నారు.

మంగళగిరి టౌన్: గుంటూరు ఆక్స్‌ఫర్డ్ మంగళగిరి బ్రాంచ్‌లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ అమీన, ప్రిన్సిపాల్ చైతన్య, పాఠశాల చైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, డైరెక్టర్ జోసఫ్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి 17వ వార్డులో గత ప్రభుత్వంలో మొదలు పెట్టిన రజక కమ్యూనిటీ హాల్ పనులను శుక్రవారం పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడేపల్లి టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మొదలు పెట్టిన పనులను పూర్తిస్థాయికి చేరకపోవడంతో ఈ ప్రభుత్వంలో తిరిగి ఆ పనులు కొనసాగించామని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో రూ.77 లక్షల సీఎస్ఆర్ నిధులను కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తిచేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దారా దాసు, దానబోయిన సుందరరావు, మేకా పుల్లారెడ్డి, ఇట్టా భాస్కర్, అద్దంకి మురళి, కె.శైలజా రాణి, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, మంగళగిరి తాడేపల్లి నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉండవల్లి పార్థసారధి, పాగోలు శ్రీనివాసరావు, సంఘ సభ్యులు తాడేపల్లి సాంబశివరావు, ధరణికోట వీరాంజనేయులు, ఉండవల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీ నేడు

తాడేపల్లి రూరల్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంపై విధిస్తున్న సుంకాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వామపక్ష నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, తుడిమెళ్ల వెంకటయ్య అన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని మేకా అమరారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం సాయంత్రం 4 గంటలకు వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ



అందుకున్న సైకిళ్లతో విద్యార్థినులు

తాడేపల్లి రూరల్: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు ఉండవల్లి దేవుని మాన్యం వద్ద ఉన్న సీవీఆర్ కల్యాణ మండపంలో శుక్రవారం ఉచితంగా సైకిళ్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డిస్ట్రిక్ గవర్నర్ (3150) డాక్టర్ ఎస్.వి. రామ్‌ప్రసాద్ హాజరై మాట్లాడారు. రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో 130 మంది బాలబాలికలకు సైకిళ్లను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణచంద్రరావు, బీజీఆర్ మైనింగ్ లిమిటెడ్ డైరెక్టర్ విసిరెడ్డి బాలకోటిరెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ అధ్యక్షులు పంగలూరి కల్యాణ్, సెక్రటరీ లక్ష్మి, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చక్రవర్తి రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రగడ రాజశేఖర్, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ, కార్యదర్శి జెట్టి శ్రావణి, కోశాధికారి కావూరి వెంకట నగేష్, ప్రాజెక్ట్ చైర్మన్ మున్నంగి వివేకానందరెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ రావూరి రమేష్ బాబు, సుకుమార్ రెడ్డి, గోపు నాగ రాజేష్, కాట్రగడ్డ శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను కొనసాగించాలి

మంగళగిరి టౌన్: నగర పాలక సంస్థ పరిధిలో ఆప్కాస్‌లో పనిచేస్తున్న 25 మంది పారిశుద్ధ్య కార్మికులను తొలగించడం దారుణమని.. తక్షణమే తొలగించిన కార్మికులను కొనసాగించాలని సీఐటీయూ నాయకులు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఎంటీఎంసీ మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు 60 ఏళ్లు నిండాయని చెప్పి 25 మంది కార్మికులను అన్యాయంగా తొలగించారని అన్నారు. ప్రతి కార్మికుడికి 65 ఏళ్ల వరకు పనిచేసుకోవడానికి అవకాశమున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ చెంగయ్య, బాలాజీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులుగా పారేపల్లి

మంగళగిరి టౌన్: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులుగా పారేపల్లి మహేష్‌ను నియమించారు. మంగళగిరి నగర పరిధిలోని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు నియామక పత్రం అందజేసి మహేష్‌ను అభినందించారు. నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బీసీలను దేవుళ్లుగా చూసిన వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల తరువాత పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రాగానే కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పి నిధులు కేటాయించలేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, కోశాధికారి కన్నా మాస్టర్, బీసీ సంఘ నాయకులు శివరామ్ బాబాజీ, హనుమంతరావు, స్వాతి గౌడ్, విజయ భాస్కర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చలో విశాఖను జయప్రదం చేయాలి

యర్రబాలెం(మంగళగిరి): డిసెంబర్ 31వ తేదీ నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖలో జరుగనున్న సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షుడు ఎం.రవి పిలుపునిచ్చారు. నగర పరిధిలోని యర్రబాలెంలో శుక్రవారం యర్రబాలెం, నవులూరు, బేతపూడి, నిడమర్రు మున్సిపల్ కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. జనవరి 4వ తేదీన జరిగే కార్మికుల మహా ప్రదర్శన ర్యాలీలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి.బాబు, ఓ.రామారావు, టి.ఆదిలక్ష్మి, శివనాగేంద్రమ్మ, కనకమ్మ, రజని, కె.కోటేశ్వరి, ఎస్.దివ్య, ఎం.పార్వతి, పాండు, ఏడుకొండలు, అంకమ్మరావు, సుభాని, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

తాడేపల్లి రూరల్: నులకపేటలో రెండు కుటుంబాలు అనారోగ్య సమస్యలతో ఉండడంతో వారికి జనతా వెల్ఫేర్ టీమ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. శుక్రవారం ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు ఆ కుటుంబాలకు రైస్ బ్యాగ్, నెలకు సరిపడా నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సాయాన్ని అందజేశారు. సాయం పొందిన రెండు కుటుంబాల వారు దాతలకు, డిప్యూటీ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సురేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలోని భగత్‌సింగ్ నగర్, పార్కు రోడ్డు, నిడమర్రు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్, బ్యాంక్ కాలనీ, గౌతమబుద్ధ రోడ్, నాంచారమ్మ చెరువు, తెనాలి రోడ్డు, పెద్దకోనేరు, హుస్సేన్ కట్ట, మార్కెట్ సెంటర్, బోసుబొమ్మ సెంటర్ ప్రాంతాల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ డీఈ సురేష్‌బాబు శుక్రవారం తెలియజేశారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సీతానగరం బోటు యార్డు, ఆశ్రమం రోడ్డు, కేఎల్ రావు కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులకు సహకరించాలన్నారు.

సర్వేపల్లి ఆశయ సాధనలో భాగస్వామ్యం కావాలి



సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు

- వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురుపూజోత్సవం
- పాల్గొన్న సమన్వయకర్త వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు



క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న వేమారెడ్డి

మంగళగిరి: తల్లిదండ్రుల తర్వాత తన భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువు మాత్రమేనని.. అలాంటి గురువులకు ఆదర్శంగా నిలిచిన సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం గురుపూజోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నగర పరిధిలోని ఆత్మకూరు పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేమారెడ్డి, హనుమంతరావులు మాట్లాడుతూ.. పిల్లలు ఉన్నత స్థాయికి చేరితే తల్లిదండ్రుల తర్వాత అంతగా గర్వించేది ఉపాధ్యాయులు మాత్రమేనన్నారు. కార్యక్రమంలో మంగళగిరి పట్టణ, రూరల్, తాడేపల్లి పట్టణ, రూరల్, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ, బుర్రముక్క వేణుగోపాలస్వామిరెడ్డి, అమరా నాగయ్య, తాడిబోయిన శివగోపయ్య, మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు, రైతు విభాగ అధ్యక్షుడు బందాపు రుక్మాంగరెడ్డి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు ఊట్ల పాలశ్రీనివాసరావు, బీసీ, యువజన, ఎస్టీ విభాగం అధ్యక్షులు తాడిబోయిన సుబ్బారావు, షేక్ గౌస్‌మొహిద్దీన్, దుర్గా నాయక్, సురేష్, ఈమని రామిరెడ్డి, తమ్మా సాంబిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

9న రైతులంతా తెనాలికి తరలిరావాలి..

మంగళగిరి: ఈనెల 9వ తేదీన వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా తెనాలి ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చే కార్యక్రమానికి నియోజకవర్గంలోని రైతులతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్న వైఎస్సార్ సీపీకి రైతులంతా అండగా నిలిచి తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఏడాది పాలనకే ప్రజలు విసుగెత్తిపోయారు..

మంగళగిరి టౌన్: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రజలు విసుగెత్తిపోయారని దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. నగర పరిధి 24, 25 వార్డులలో శుక్రవారం బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. కూటమి వైఫల్యాలను ఎండగట్టారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎలా ఉన్నది.. ఇప్పుడు చంద్రబాబు పాలన ఎలా ఉన్నది అనేది ప్రజలకు వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, జిల్లా యాక్టివ్ సభ్యురాలు మల్లవరపు సుధారాణి, నాయకులు పారేపల్లి విజయలక్ష్మి, కొసనం శ్రీనివాసరావు, మాతంగి బాబు, ఆంజనేయులు, ఉద్దంటి మానస, మురుగుడు సాంబయ్య, మల్లికార్జునరావు, శ్రీనివాసరావు, నవీన్, మురళీ తదితర నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి గౌరీ తనయుడు

ప్రత్యేక పూజల్లో మాజీ ఎంపీ మోదుగుల, డైమండ్ బాబు



పొన్నెకల్లు వేడుకల్లో మోదుగుల, డైమండ్ బాబు



నిమజ్జనానికి వెలుతున్న గణపతి విగ్రహం



రామాలయం వద్ద ఏకదంతుడి ఊరేగింపు

తాడికొండ: తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రెడ్డియూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ గుంటూరు, పల్నాడు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు (డైమెండ్ బాబు)లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన కంది శ్రీనివాసరెడ్డి రూ.3.22 లక్షలకు లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వంగా పోలారెడ్డి, మాజీ అధ్యక్షుడు ముప్పాళ్ల మనోహర్, గ్రామపార్టీ అధ్యక్షుడు దొంతిరెడ్డి సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

ఫిరంగిపురం: సొలస బస్టాండు సెంటర్లో రెడ్లసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహ నిమజ్జనం శుక్రవారం నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో రామాలయం వద్ద ఏకదంతుని విగ్రహాన్ని ఊరేగించి నిమజ్జనానికి అమరావతికి తరలించారు.

దుగ్గిరాల: మండలంలో వినాయక విగ్రహ గ్రామోత్సవం ఘనంగా జరిగింది. శుక్రవారం శృంగారపురంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. లడ్డూ వేలం పాటలు, అన్నదాన కార్యక్రమాలను భక్తులు వేడుకగా నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

మేడికొండూరు: పేరేచర్లలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్ద మసీదు నుంచి సెంటర్ వరకు ఎల్ఎంఎస్ కాలనీ వీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుగ్గిరాల: ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగు జాడల్లో నడవాలని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు షేక్ సుభాని అన్నారు. శుక్రవారం మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజానగర్‌లో ఆయన పండుగను ఉద్దేశించి మాట్లాడారు.

కిశోర బాలికలకు ఆరోగ్యంపై అవగాహన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని కృష్ణనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నవజీవన్ బాలభవన్ సైక్రియాటిస్ట్ అనూష మాట్లాడుతూ.. బాలికల ఋతుక్రమం, ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఋతుక్రమ సమయంలో బాలికలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పి.శిరోమణి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, లీల, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.